


# కరపత్రం

SINCE 2014

శుక్రవారం జూన్ 13 2025 | సంపుటి :0 | సంచిక :238 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



# ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర

## - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,జూన్12:
దేశ ఆర్థిక ఆరోగ్య భద్రతను చార్టెడ్ అకౌంట్లు సమర్థంగా నిర్వహిస్తు న్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. జాతీయ స్థాయి సిఎ విద్యార్థుల సదస్సులో భాగంగా ముఖ్యోపన్యాసం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. సిఎ అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఇది జాతి నిర్మాణంలో భాగస్వామ్యం అన్నారు. మీ నిజాయితీయే మీ అత్యంత విలువైన ఆస్తి. -టెక్నాలజీ, ఆటోమేషన్ వేగంగా మారుతున్న ఈ యుగంలో నైతికతకు కట్టు-బడి ఉండే అవసరం మరింత పెరిగింది. మీరు చేసే ప్రతి పని నిజాయితీ, సమన్యాయం, బాధ్యతను ప్రతిబింబించాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్ తెలంగాణను ప్రపంచ పటంలో నిలపాలనే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం అనేక మెగాపథకాలపై దృష్టిసారించినట్లు- భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యంగా, హైదరాబాద్‌ను చార్టెడ్ అకౌంట్లకు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పార్క్‌ల ద్వారా హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. తెలంగాణ ఈ రోజు దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ- పడుతోంది. రీజినల్ రింగ్ రోడ్, మూసీ రివైటలైజేషన్, ఫ్యూచర్ సిటీ- ప్రాజెక్టుల వంటి యోచనలతో తెలంగాణ అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలుస్తోంది,' అని డిప్యూటీ- సీఎం వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు భట్టి విక్రమార్క జ్ఞానాన్ని, నైతికతను రెండు చేతుల్లో పట్టు-కొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చార్టెడ్ అకౌంట్ల కృషి తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యం కావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.



2 లో

## విమాన ప్రమాద ఘటనలో ఒకేఒక్కడు మృత్యుంజయుడిగా బయటపడ్డ రమశ్ కుమార్

అహ్మదాబాద్,జూన్ 12:
అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ఒకే ఒక్కడు బతికాడు. అతను మృత్యుంజయుడిగా నిలిచాడు. విశ్వాస్ కుమార్ రమేష్ లండన్ వెళుతున్న ప్రయాణికుల్లో బతికి బయటపడ్డాడు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కొన్ని సెకెన్లలోనే కూలిపోయిన సంగతి తెలిసిందే. మొత్తం 242 మంది ప్రయాణికులతో వెళ్తున్న విమానం ఒక్కసారిగా కూలిపోయి మంటల్లో చిక్కుకుంది. భారీ ప్రాణనష్టం సంభవించింది.

## కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు



హైదరాబాద్:
భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ , ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ.. కేటీఆర్, కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలను అసెంబ్లీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తామన్నారు.



2 లో

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం..

# 133మంది ప్రయాణికులు మృతి

అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలో ఎయిర్ ఇండియా విమానం కూలిపోవడంతో 133 మంది మృతిచెందారు. ప్రమాద సమయంలో విమానంలో 232 మంది ప్రయాణికులు,10 మంది సిబ్బంది ఉన్నారు. గురువారం (జూన్ 12) మధ్యాహ్నం 1.17 గంటలకు ఎయిర్ ఇండియా విమానం లండన్‌కు బయలుదేరినప్పుడు మేఘనినగర్ ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది.విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటిష్ జాతీయులు, 7 మంది పోర్చుగీస్, ఒక కెనడియన్ ఉన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘనినగర్ ప్రాంతానికి సమీపంలో విమానం కూలిపోయింది. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కనిపించింది.



2 లో

## ప్రణీత్ రావుకు సిట్ నోటీసులు..జూన్ 13) విచారణకు రావాలని ఆదేశం

- ఎల్లుండి(జూన్ 14) ప్రభాకర్ రావు విచారణ
- హార్డ్ డిస్కుల ధ్వంసంపై దర్యాప్తు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

హైదరాబాద్:
ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్ రావు హైదరాబాద్ కు రావడంతో దర్యాప్తులో సిట్ వేగం పెంచింది. రేపు విచారణకు రావాలంటూ ప్రణీత్ రావుకు నోటీసులు జారీ చేసింది. ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ ఆధారాలను ధ్వంసం చేసినట్లు అభియోగం ఉంది.




2 లో

# కెసిఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు

- » బిజెపి,రేవంత్ రెడ్డి మాత్రమే ఒక్కటే
- » మోడీ ప్రాపకం కోసం రేవంత్ తంటాలు
- » ఢిల్లీలో రాహుల్ అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు
- » మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,జూన్ 12 :
గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గిరి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ




హైదరాబాద్:
తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్, ఢిల్లీ తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఎండీగా జె.శంకరయ్య, ఆర్అండ్ఆర్ కమిషనర్‌గా శివకుమార్ నాయుడు, రిజిస్ట్రేషన్స్ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా ఆర్.హనుమంతు, నిజామాబాద్ కలెక్టర్‌గా వినయ్ కృష్ణారెడ్డి, హైదరాబాద్ కలెక్టర్‌గా హరిచందన దాసరి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్‌కుమార్, ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను నియమించింది.తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా వల్లూరి క్రాంతి, హ్యూమన్ రైట్స్ కమిషనర్ సెక్రటరీగా నిర్మల క్రాంతి వెస్లీ, ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా నిఖిల్ చక్రవర్తి, సమాచారశాఖ కమిషన్ కార్యదర్శిగా భారతి లక్‌పతి నాయక్, సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఈ. నవీన్ నికోలస్, హన్మకొండ కలెక్టర్‌గా స్నేహశబరీష్, స్త్రీ,శిశు సంక్షేమ డైరెక్టర్‌గా శ్రీజన, ఆరోగ్యశ్రీ సీఈవోగా ఉదయ్ కుమార్, ఐఅండ్‌పీఆర్ స్పెషల్ కమిషనర్‌గా చెక్క ప్రియాంక బదిలీ అయ్యారు.

# నివేదిక ఎప్పుడు? 115 మందిని విచారించిన కాళేశ్వరం కమిషన్



మిగతాది 2లో

- » విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, కాగ్ రిపోర్టుల పరిశీలన
- » ఇంజినీర్లు, నిర్మాణ సంస్థలు, ప్రభుత్వ పెద్దలను ప్రశ్నించిన ఘోష్
- » ప్రభుత్వానికి ఏం రిపోర్ట్ ఇవ్వబోతున్నారు..?
- » ఎవరిని దోషులుగా తేల్చబోతున్నారు..? ఆధారలేంటి..?
- » ఆసక్తికరంగా మారిన కాళేశ్వరం రిపోర్ట్

హైదరాబాద్:
కాళేశ్వరంలో కీలకమైన కేసీఆర్ విచారణ పూర్తయింది. ఇప్పటి వరకు 115 మందిని విచారించిన కమిషన్ ఏం తేల్చబోతోందనేది ఆసక్తికరంగా మారింది. 15 నెలల క్రితం సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కమిషన్ గడువును ప్రభుత్వం ఆరు సార్లు పొడిగించింది.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం జూన్ 13 2025

## ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులు ప్రారంభం

- సంతోషాన్ని వ్యక్తం చేసిన ఆత్మకూరు మండలం ప్రజలు




**కరపత్రం ప్రతినిధి ఆత్మకూరు**
ఆత్మకూర్ మండల కేంద్రం నందు గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆత్మకూర్,హన్మకొండ జిల్లాలో ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నటి వంటి సైన్స్ గ్రూపులు ఎంపీసీ/బీపీసీ తెలుగు/ఇంగ్లీష్ లలో అడ్మిషను ప్రారంభమయినవి.అదే విధంగా సీఈసీ (తెలుగు/ఇంగ్లీష్ లో) కూడా అడ్మిషన్లు ప్రారంభమయినవి,కావున విద్యార్థిని,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరని ప్రార్థన.ప్రిన్సిపాల్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల, ఆత్మకూరు,హనుమకొండ (టి.జి.)

## జనగామ పురుషుల పొదుపు సంఘం నేడు 25 వా వార్షిక మహాసభ జరిగింది...



**కరపత్రం ప్రతినిధి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ 12**
అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో , జనగామ పురుషుల పొదుపు సంఘం నేడు 25 వా వార్షిక మహాసభ జరిగింది 2000 సంవత్సరంలో 90 మంది సభ్యులతో స్థాపించి నేటికీ 395 సభ్యులతో 60 లక్షల నిధులతో సంఘం నడుస్తుంది నేడు అధ్యక్ష ఉపాధ్యాయ ఎన్నికలు జరిగినాయి అందులో బేక్కంటి రాజు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా బైతి బీరయ్య ను ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ముఖ్య ఆహ్వానితులుగా సమితి అధ్యక్షులు శ్రీరంగు తిరుపతి సిడిఎఫ్ ధర్మకర్త గుర్రాల అరుణ మహిళా సంఘం అధ్యక్షురాలు కత్తుల సుజాత మహిళా సంఘం ఘనకురాలు తిరుమల మరియు సంఘ పాలకవర్గం కొండం రాజిరెడ్డి, వద్ద మల్ల కనకయ్య ,గాడి పెల్లి రాజశేఖర్ ,వద్ద మల్ల కనకయ్య ,పూదరి అనిల్ కుమార్ ,మోటే బీరయ్య, కుడుముంజ సదానందం, వద్దామల ప్రశాంత్ కత్తుల కపిల్. తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు ఆసరాగా గౌతమ బుద్ధ సేవాసమితి



**కరపత్రం ప్రతినిధి దమ్మపేట,జూన్ 12 :**
దమ్మపేట మండలం,గోపాలపురం, గ్రామానికి చెందిన. రాజిని పోలమ్మ, అనే నిరుపేద మహిళ అనరోగ్యం కారణం గా చనిపోతే ఆమె అంత్యక్రియలు చేయడనికి కూడా కుటుంబం సభ్యుల దగ్గర ఆర్థిక స్తోమత లేక వారు గౌతమ బుద్ధ సేవా సమితి వారికి తెలుపుపగ గౌతమ బుద్ధ సేవా సమితి వారు అట్టి నిరుపేద మహిళకు ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌతమ బుద్ధ సభ్యులు.షేక్ అజీమ్,పాలడుగుల అబ్బులు,షేక్ జాన్పాషా,రొయ్యల కుమార్ పాల్గొన్నారు.

## మాజీమంత్రి జలగం వెంగళ్రావు వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే .

**కరపత్రం ప్రతినిధి**
సత్తుపల్లి పట్టణం జలగం పార్క్ లో మాజీ ముఖ్య మంత్రి, అభివృద్ధి ప్రదాత, సర్దార్ జలగం వెంగళ్రావు వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన.. సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా



రాగమయి దయానంద్. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి పట్టణం మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జలగం అభిమానులు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కెసిఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు

మొదటి పేజీ తరువాయి
స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ- చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా నిజామాబాద్‌లో అరవింద్‌పై, మెదక్‌లో రఘునందన్‌పై, ఆదిలాబాద్‌లో నగేశ్‌లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు.స్వయంగా ప్రధాని మంత్రి మోదీ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదు..? ఓటుకు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకదు కానీ ప్రధానిని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్‌మెంట్ ఎలా దొరుకుతుంది..? బండి సంజయ్ బహిరంగంగానే రేవంత్ రెడ్డి పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్, బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటు-న్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు. బీజేపీలోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టు-న్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ రెడ్డిని నమ్మకండి.. కాంగ్రెస్ పార్టీని ఖతం చేసి బీజేపీలోకి పోతారు అని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తెలంగాణకు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సందర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు. ఏపీకి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 4వ ప్లేస్‌కు, జీడీపీలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13వ స్థానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువు. తెలంగాణ అప్పుల పాలైందని, తెలంగాణ ముఖ్యమంత్రిగా వెళ్తే దొంగలా చూస్తున్నారని తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకి అన్యాయం చేస్తున్నారు. 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకురాలే. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న టీ-డీపీ ఎంపీలు వేల కోట్లు- నిధులు తెచ్చుకున్నారు. నిధుల వరద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుపోతున్నారు. పోలవరం, అమరావతి రాజధాని, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కు వేల కోట్లు-, బనకచర్లకు జాతీయ హోదా తెస్తుంటే మన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఒక్క రూపాయి కూడా తెలంగాణకు తేవట్లేదు. కాబట్టి తెలంగాణకి అసలైన శత్రువులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలే..? బీఅరెస్ పార్టీకి, కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి ఉంటే తెలంగాణకు ఈ గతి పట్టేదా. 45 సార్లు ఢిల్లీకి పోతే 4 సార్లు కూడా రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి బతుకు అలా ఉంది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

### అహ్మదాబాద్ విమాన ప్రమాదం..

## 133మంది ప్రయాణికులు మృతి

మొదటి పేజీ తరువాయి
అగ్ని మాపక దళాలు ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్ షా ,పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడారు. ఇద్దరు మంత్రులను అహ్మదాబాద్ వెళ్లి బాధితులకు సాధ్యమైనంత సహాయం అందించాలని ప్రధాని కోరారు. ఈ ప్రమాదం తర్వాత అమిత్ షా గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్‌తో కూడా మాట్లాడి ప్రమాదంపై ఆరా తీశారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787. దాని విమాన నంబర్ AI-171 అహ్మదాబాద్ నుండి గాట్విక్‌కు వెళ్లింది.ప్రమాద సమయంలో విమానంలో 242 మంది ప్రయాణికులున్నారు. వీరిలో 2 పైలట్లు, క్యాబిన్ సిబ్బంది10 మంది, ప్రయాణికులు 230 మంది ఉన్నారు. కెప్టెన్ సుమిత్ సభర్వాల్ LTC కి 8,200 గంటల అనుభవం ఉండగా ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కుందర్‌కు 1,100 గంటల అనుభవం ఉంది.ప్రమాదం గురించి, మృతులు, ఇతర వివరాలకు 011-24610843 , 9650391859 నంబర్‌లను జారీ చేసింది DGCA.అహ్మదాబాద్ విమాన ప్రమాదం..37 సంవత్సరాల క్రితం జరిగిన విమాన ప్రమాద జ్ఞాపకాలను గుర్తు చేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 137 మంది మరణించారు. ఈ ప్రమాదంలో బోయింగ్ 737-200 విమానం వాతావరణ అనుకూలించకపోవడంతో కూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానం నోబుల్ నగర్‌లోని ఒక పొలంలో పడిపోయింది. ఈ ప్రమాదం భారత చరిత్రలో అత్యంత ఘోరమైన విమాన ప్రమాదం.

## నివేదిక ఎప్పుడు? 115 మందిని విచారించిన కాళేశ్వరం కమిషన్

మొదటి పేజీ తరువాయి
ఏప్రిల్ నెలాఖరు నాటికి 400 పేజీలతో కమిషన్ నివేదికను సిద్ధం చేసింది. కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్ ను విచారణకు పిలవక పోవచ్చనే లీకులు వచ్చాయి. ఏప్రిల్ 30వ తేదీతోనే గడువు ముగుస్తుందని అంతా భావించారు. అనూహ్యంగా ప్రభుత్వం కమిషన్ గడువు పెంచింది. ఇదే క్రమంలో కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్ కు నోటీసులు జారీ అయ్యాయి.ఈ నెల 6న ఈటల రాజేందర్ ను, 9న మాజీ మంత్రి హరీశ్ రావును, 11న మాజీ సీఎం కేసీఆర్ ను కమిషన్ విచారించింది. ఈ ముగ్గురూ కూడా దాదాపు ఒకే సమాధానం చెప్పారు. నిన్న కేసీఆర్ విచారణ ఇన్ కెమెరాలో జరగగా ఆయనను అడిగిన ప్రశ్నలు, జవాబులు బయటికి వచ్చాయి. అంతా అధికారులు, ఇంజినీర్ల సూచనల మేరకే చేసినట్టు ముగ్గురు చెప్పుకొచ్చారు. అంతకు ముందు పీసీ ఘోష్ కమిషన్ ఈఎన్సీలు, చీఫ్ ఇంజినీర్లు, రిటైర్డ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను విచారించింది. వారి నుంచి సమాధానాలు రాబట్టింది. వారితోపాటు నిర్మాణ సంస్థల ప్రతినిధులతోనూ మాట్లాడింది. వారి నుంచి సమాధానాలు రాబట్టడంతోపాటు ప్రతి దీ అఫిడవిట్ రూపంలో తీసుకుంది.

**మూడు నివేదికల అధ్యయనం**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరిగిన అవినీతిపై విచారణ జరుపుతున్న పీసీ ఘోష్?కమిషన్ మూడు నివేదికలను పరిశీలించింది. కాళేశ్వరం అక్రమాలపై తేల్చేందుకు ఏర్పాటు చేసిన విజిలెన్స్ కమిటీ విచారణ నివేదికను తెప్పించుకుంది. అదే సమయంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) నివేదిక ను కూడా తెప్పించుకొని పరిశీలించింది.ఆర్థిక పరమైన అంశాల కోసం కాగ్ నివేదికను కూడా చూసింది. ఈ మూడు నివేదికలను బేరీజు వేసుకోవడంతోపాటు, 115 మంది చెప్పిన సమాధానాలు, ఇచ్చిన అఫిడవిట్ల ఆధారంగా తుది నివేదికను సిద్ధం చేసి ఎవరు దోషి అన్నది తేల్చాల్సి ఉంటుంది. కేసీఆర్ మెదడు కరిగించి రూపొందించినట్టు చెబుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు పాపం ఎవరికి చుట్టుకుంటుందనే ఆసక్తి సర్వత్రా నెలకొంది.

**సీఎం వద్ద ఉన్న ఆధారాలేంటి?**

కాళేశ్వరం అక్రమాలను రెండు మూడు రోజుల్లో బట్టబయలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి నిన్న ఢిల్లీలో మీడియాతో చేసిన చిట్ చాట్ లో చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌పై ప్రజెంటేషన్ ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమవడం ఆసక్తికరంగా మారింది. సీఎం మాట్లాడిన తర్వాత తాను కూడా మాట్లాడతానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏ వివరాలు బయటపెట్టబోతున్నారనే ఆసక్తి నెలకొంది

## ప్రణీత్ రావుకు సిట్ నోటీసులు..జూన్ 13) విచారణకు రావాలని ఆదేశం

మొదటి పేజీ తరువాయి
రెండు రోజుల పాటు ప్రభాకర్ రావును ప్రశ్నించిన సిట్.. ఆయన చెప్పిన సమాధానాల ఆధారంగా రేపు మరోమారు ప్రణీత్ రావును ప్రశ్నించనుంది.
ఎవరి ఆదేశాల మేరకు హార్డ్ డిస్కులు ధ్వంసం చేశారన్నది తేల్చేందుకే నోటీసులు జారీ చేసినట్టు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే విచారణ ఎదుర్కొన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు తనకేం సంబంధం లేదంటూ సిట్ కు తెలిపిన విషయం విదితమే.. ప్రణీత్ రావును చెప్పిన సమాధానాల ఆధారంగా ఎల్లుండి మరో మారు ప్రభాకర్ రావును విచారించేందుకు సిట్ రెడీ అవుతోంది.

## విమాన ప్రమాద ఘటనలో ఒకేఒక్కడు మృత్యుంజయుడిగా బయటపడ్డ రమశ్ కుమార్

మొదటి పేజీ తరువాయి
ఈ విమానంలో ప్రయాణిస్తున్న అందరూ ప్రాణాలు కోల్పోయారని వార్తలు వచ్చాయి. అయితే ఒక్క వ్యక్తి అంత పెద్ద దుర్ఘటన నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు. అంత పెద్ద ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఆ వ్యక్తి పేరు విశ్వాస్ కుమార్ రమేష్. భారత సంతతికి చెందిన ఇతడికి బ్రిటన్ పౌరసత్వం ఉంది. భారత్‌లో ఉంటున్న తన కుటుంబ సభ్యులను కలిసేందుకు అతడు ఇటీవల ఇక్కడి వచ్చాడు. తిరిగి లండన్ వెళ్లేందుకు ఎయిరిండియా విమానం ఎక్కాడు. అతడు తన సోదరుడితో కలిసి ప్రయాణిస్తున్నాడు. ఆ సోదరుడి ఆచూకీ మాత్రం ఇప్పటివరకు లభ్యం కాలేదు. విశ్వాస్ ఎయిరిండియా విమానంలో సీట్ నెంబర్ 11ఆలో కూర్చుని ప్రయాణిస్తున్నాడు.హాస్పిటల్‌లో చికిత్స అనంతరం స్పృహలోకి వచ్చిన విశ్వాస్ ప్రమాదం తర్వాత తన పరిస్థితిని వివరించాడు. నాకు స్పృహ వచ్చే సరికి నా చుట్టూ మృతదేహాలున్నాయి. నాకు చాలా భయం వేసింది. నేను పైకి లేచి పరిగెత్తాను. ఎక్కడ చూసినా విమానం శిథిలాలే కనబడ్డాయి. నన్ను ఎవరో పైకి పట్టుకుని ఆంబులెన్స్ ఎక్కించి హాస్పిటల్‌కు తీసుకొచ్చారని తేరుకున్న తరవాత వివరించాడు.

## రహదారి భద్రతలను పాటించాలి పాఠశాలల బస్సు డ్రైవర్లకు అవగాహన సమావేశం

పాఠశాలల బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలు తప్పక పాటించాలని కోదాడ మోటార్ వాహన తనిఖీ అధికారి షేక్ జిలాని అన్నారు. గురువారం కోదాడలో పాఠశాలల బస్సు డ్రైవర్లకు అవగాహన సమావేశం ఏర్పాటు- చేసి మాట్లాడారు. విద్యార్థులతో వెళ్లే వాహనాల్లో సహాయకులను ఏర్పాటు- చేసుకోవాలన్నారు. కోదాడ పరిధిలో 220కి పైగా స్కూల్స్, కాలేజీల బస్సులు ఉన్నాయని, అందులో ఇప్పటి వరకు 95 శాతం వాహన సామర్థ్య పరీక్షలు చేయించినట్లు- తెలిపారు. మిగిలిన బస్సులు కూడా త్వరగా వాహన సామర్థ్య పరీక్షలు చేయించాలన్నారు.స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించే టప్పుడు, దించేటప్పుడు నిర్దేశిరచిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్‌ఫోన్లు ఉపయోగించినట్లు- తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటు-లో ఉంచాలన్నారు. బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

## జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల్లో మార్పులు సీతక్కకు నిజామాబాద్ బాధ్యతలు

తెలంగాణ ప్రభుత్వం జిల్లా ఇన్‌చార్జి మంత్రులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నది. కేబినెట్‌లోకి కొత్తగా తీసుకున్న మంత్రులకు సైతం బాధ్యతలు అప్పగించింది. పాత మంత్రులకు కేటాయించిన జిల్లాలను మార్చింది. మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి బాధ్యతలు అప్పగించింది. నల్లగొండకు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఖమ్మం జిల్లాకు వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్‌కు జూపల్లి కృష్ణారావు బాధ్యతలు అప్పగించింది. నిజామాబాద్ ఇన్‌చార్జిగా సీతక్క, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వర రావు, మహబూబ్‌నగర్‌కు దామోదర్ రాజనర్సింహా, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్‌చార్జిగా పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

## బిజిగిరి షరీఫ్ గ్రామంలో రెండోరోజు కొనసాగిన భూ భారతి -రెవిన్యూ సదస్సు




**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జోన్ 12**



జమ్మికుంట మండలం బిజిగిరిషరీఫ్ గ్రామంలో 12.06.2025 న నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం 161 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై రావడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి తహశీల్దార్ నల్ల వెంకట రెడ్డి నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం శంకర్ గిర్దావర్లు సత్యనారాయణ , , ఎంపీఎస్ ఓ సర్వేయర్ ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 13వ డివిజన్ ని యథావిధిగా కొనసాగించాలి

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి



రామగుండం కార్పొరేషన్ 60 డివిజన్ల పునర్విబజనలో బాగంగా, డ్రా బాగంగా, డ్రాఫ్ట్ కమిటీలో మెన్షన్ చేయకుండా గల్లంతు చేసిన సుమారు 1600 ఓట్లతో కూడిన 9-7-1 నుండి 9-7-711 వరకు ఉన్న 800 ఇండ్లను తిరిగి 13వ డివిజన్ కి వచ్చేలా చేయాలని రామగుండం. కార్పొరేషన్ టౌన్ ప్లాన్ అధికారి నవీన్ కి డివిజన్ ప్రజల తరపున కటుకు ప్రవీణ్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కటుకు ప్రవీణ్ మాట్లాడుతూ ఓ పద్ధతి లేకుండా ప్రతి 5 ఏండ్లకు ఒకసారి డివిజన్ల విభజన అని ప్రజలను అయోమయ పరుస్తున్నారని విమర్శించారు. అలాగే మా పాత 13వ డివిజన్ నీ యథావిధిగా కొనసాగించాలని, లేకుంటే డివిజన్ ప్రజలతో రామగుండం కార్పొరేషన్ ఆఫీసు ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వ ఉండకుండ చర్యలు కమిషనర్ ఎండీ ఆయాజ్



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట: జూన్ 12**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో షిల్ట్ ను 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా తొలగించడం జరిగినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. గురువారం లోతట్టు ప్రాంతాల్లో కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న వర్ష కాలం దృశ్య లోతట్టు ప్రాంతాలు కొత్తపల్లి, రామన్నపల్లి, హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ ప్రాంతాలలో షిల్ట్ ను తొలగించి, వరద నీరు ఎక్కడ ఆగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారీ వర్షాలు సంభవించినప్పుడు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండి, మున్సిపల్ సిబ్బంది సహకరించాలని, వర్షా కాలంలో దోమలు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈలు నరేష్, వికాస్ శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విమనప్రమాదంపై పవన్ దిగ్భ్రాంతి

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్,జూన్12**

అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న విమాన ప్రమాదంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఇది ఊహించలేని ఘటన అని, దేశమంతా బాధిత కుటుంబాలకు అండగా నిలబడాల్సిన సమయమని అన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కుప్పకూలిపోవడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులకు బలం చేకూరాలని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# పాటల పల్లకిలో 12 గంటల మోత కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**కరపత్రం ప్రతినిధి వీణవంక జూన్ 12**

ఈనెల తేదీ :15 -6 -2025 ఆదివారం రోజున తెలంగాణ ఉద్యమ కవి,గాయకులు నేర్నాల కిషోర్, తెలంగాణ కాంగ్రెస్ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆధ్వర్యంలో కరీంనగర్ లోని కళాభారతిలో జరిగే పాటల పల్లకిలో 12 గంటల మోత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కవి, గాయకులు గోనెల సమ్మన్న ముదిరాజ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తెలంగాణ ఉద్యమంలో తమ మాట, పాట, ఆటతో ఎంతో కృషి చేసిన కళాకారులందరూ తమ కుటుంబాలను వదిలిపెట్టి,జీవితాలను త్యాగం చేసి రాష్ట్రాన్ని



సాధించుకున్నారు. చాలామంది కళాకారులు నిరుద్యోగులుగా మిగిలిపోయి పూటగడవని పరిస్థితిలో ఉన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం 550 మందికి ఉద్యోగాలు ఇచ్చి మిగతా కళాకారులను మరిచిపోయి వారికి అన్యాయం చేశారు.ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ఎన్నికలకు ముందు చెప్పినట్లుగా మిగిలిపోయిన మిగతా కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని వేడుకుంటూ కళాభారతి కరీంనగర్లో తలపెట్టిన పాటల పల్లకిలో 12 గంటల మోత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలంలోని మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని నిరుద్యోగ కళాకారులను కోరినారు. ఈ కార్యక్రమంలో గోనెల సమ్మన్న,వడ్డేపల్లి శ్రీను,మారముల్లప్రభు,కొలిపాక రామస్వామి, గోనెల పెద్దులు,పూదరి రమేష్,దాసారపుసమ్మయ్య,అంబాల మదునయ్య, దాసారపుచంద్రమౌళి, రాజేష్,దాసారపు రాజు,మారముల్ల కిరణ్ పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ పార్కింగ్ వద్ద పేదలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం

– దాతల సహకారంతో అభాగ్యులకు 1511 రోజులుగా అన్నదాన కార్యక్రమం

**కరపత్రం ప్రతినిధి వేములవాడ జూన్ 12**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1511 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో గురువారం రోజున రాజన్న ఆలయ పార్కింగ్ స్థలంలో పేదలకు, అన్నార్తులకు మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా అన్నారం, మానకొండూర్ వాస్తవ్యులు మెట్టు భూమయ్య, కీర్తన, మధుకర్ గార్లు మరియు కావ్య చైతన్య దంపతులు, పుట్టిన రోజు సందర్భంగా లండన్ వాస్తవ్యులు బిరుదరాజు నవీన్ కుమార్ మాలతి దంపతులు, మనుమరాలి పుట్టినరోజు సందర్భంగా అరిసెల రవీందర్ విజయలక్ష్మి దంపతులు జువ్వాడి



వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి




సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ నాగుల చంద్రశేఖర్, గుమ్మడి కుమార్, సగ్గు రాహుల్, పిట్టల రాజ్ కుమార్, మెట్టు భూమయ్య, కీర్తన, మధుకర్ మరియు కావ్య చైతన్య దంపతులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు లబ్ధి..ప్రణవ్..

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జూన్ 12**

– పట్టణాల్లో,గ్రామాల్లో పండగలా ముగ్గు పోసే కార్యక్రమం..

– పలు ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను అందజేసిన ప్రణవ్.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని,పదేళ్ల నిరీక్షణ తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేసే కార్యక్రమానికి హాజరవుతుండడంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ మండలం సింగాపూర్,జూపాక గ్రామాల్లో 20 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు మిఠాయిలు పంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి,మంత్రులకు,నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం



ప్రణవ్ మాట్లాడుతూ పదేళ్లలో ఇళ్లు,రేషన్ కార్డు ఇవ్వాలని ప్రజల నుండి డిమాండ్ వచ్చిన వాటిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారులను గుర్తించి రాజకీయలకు అతీతంగా ఇల్లు ఇస్తున్నామని అన్నారు.మొదటి విడతలో ఇళ్లు రాని వారు రానున్న 3 నెలల్లో మరో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం కొనసాగుతుందని ఎవరు ఆధర్యపడొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**జమ్మికుంట మున్సిపల్ పరిధిలో...**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది





జమ్మికుంటలో గల 14 వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు ప్రణవ్..ప్రజలు ప్రభుత్వం సూచించిన నియమాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీసరస్వతి శిశు మందిరాలు సంస్కృతి ,సంప్రదాయాలకు నిలయాలు...

– టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య......

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్ 12**

విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి ...జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ నూతనభవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య , విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి లింగం సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలోనే శ్రీ సరస్వతీ శిశు మందిరాలు మన సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలని అలాంటి సంస్థలను మనం కాపాడుకున్నప్పుడే మన మనుగడ ఉంటుందని పూర్వ విద్యార్థుల ఆధారంగా మరియు ,పోషకుల ఆధారంగా విద్యతో పాటు అభివృద్ధి కూడా సాధిస్తున్నామని అందులో భాగంగానే జమ్మికుంట



పట్టణంలో నూతన ప్రారంభించామని వారు అన్నారు.

రానున్న రోజుల్లో కార్పొరేట్ విద్యకు అనుగుణంగా శ్రీ సరస్వతీ శిశు మందిరాలను తీర్చిదిద్దామని ఏ అవసరం ఉన్న నాకు తెలియచేయాలని ఎమ్మెల్సీ కొమురయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాధికారి మంతెన హేమలత, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, పూర్వ విద్యార్థి సునీత శ్రీ సరస్వతీ విద్యాపీఠ సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు, తేళ్ళ



రాజమౌళి, కాటం రవీందర్ ,డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆవాల రాజారెడ్డి, గంగాడి కృష్ణారెడ్డి, కర్ర సంజీవరెడ్డి,ఆకుల రాజేందర్, దాసరి రవీందర్, బుర్ర శివయ్య, చదువు కిరణ్ కుమార్ రెడ్డి, పాకాల రవీందర్ రెడ్డి, ముక్క జితేందర్ గుప్తా, చిదురాల భాస్కర్, ఆకుల రాజయ్య, నల్ల దేవేందర్ రెడ్డి, శీల జయప్రకాష్, బాదం రమేష్, సుధాకర్ రావు గుంటి శ్రీనివాస్ , సదానందం ,రాజు, సంపత్ రావు మరియు పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ ఆచార్యులు విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై అనుమానాలు

## ఉత్పత్తి..నాణ్యతలపై పలు సందేహాలు

**కరపత్రం ప్రతినిధి అహ్మదాబాద్,జూన్12**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండిమా విమానం ప్రమాదానికి గురైంది. లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ-171 కుప్పకూలింది. ఇది బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం. టేకాఫ్ అయిన కొద్ది సమయంలోనే అదుపు తప్పింది. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదం తర్వాత సంఘటనా స్థలానికి చేరుకొని, సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానాల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఈ విమానాలు వివాదాల్లో కూరుకుపోయాయి. ఉత్పత్తి పక్రియ.. నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్, స్కిన్ సర్ఫేసింగ్ సమస్యలపై పలువురు ఇంజినీర్లు ఆరోపణలు వ్యక్తం చేశారు. బోయింగ్ అక్రమాలకు పాల్పడు తోందంటూనే,.. విమానాల తయారీలో షార్ట్‌కట్స్ వైఫల్యాలపై హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో 2020లో అనేక బోయింగ్ 787 విమానాలను ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్ స్కిన్ సర్ఫేసింగ్ సహా నాణ్యత నియంత్రణల సమస్యల కారణంగా గ్రౌండింగ్ చేశారు. బోయింగ్ ఇంజినీర్ సామ్ సలేహ్‌పూర్ 787, 777 రెండింటిలోనూ తయారీ షార్ట్‌కట్స్, తయారీ వైఫల్యాలపై హెచ్చరికలు చేశారు. ఆయా సమస్యలు విమానాల వయసు పెరిగే కొద్దీ ప్రమాదాల బారినపడే అవకాశాలుంటాయని హెచ్చరించారు. విజిల్‌బ్లోయర్ వాదనలపై ఎఫ్‌ఏఏ సైతం దర్యాప్తు చేశారు. 787 నిర్మాణాన్ని ప్రభావితం చేసే ఏరోస్పేస్ -గ్రేడ్ -టైటానియం మిశ్రమం బదులుగా స్టాండర్డ్ -టైటానియం తదితన పదార్థాలను వినియోగిస్తున్నట్లు- ఎఫ్‌ఏఏ గుర్తించింది. 787 డ్రీమ్‌లైనర్ ఉత్పత్తిలో బోయింగ్ అనేక సమస్యలను ఎదుర్కొంది. ప్రధాన సమస్యల్లో ఒకటి దాని సరఫరా గొలుసు, ఉత్పత్తి పక్రియలో జాప్యం. అలాగే, బోయింగ్ విమానం ఈ మోడల్‌లోని భాగాలకు నాణ్యత నియంత్రణ లేదని తేలింది. దాంతో భద్రతా సమస్యలను లేవనెత్తింది. భద్రతా సమస్యల కారణంగా, విమానం భద్రత, నాణ్యతను ప్రశ్నించిన నియంత్రణ సంస్థల నుంచి బోయింగ్ దర్యాప్తులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ వివాదాలు బోయింగ్‌కు ఆర్థిక నష్టాలను తీసుకువచ్చాయి. అదే సమయంలో కంపెనీ ప్రతిష్టను సైతం ప్రభావితం చేశాయి. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ జెట్ చుట్టూ ఉన్న వివాదం
విమానయాన పరిశ్రమలో నాణ్యత నియంత్రణ, ఉత్పత్తి పక్రియల ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. బోయింగ్ ఈ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంది. కానీ, వివాదం కంపెనీ ప్రతిష్ట, ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసింది.

## వారసత్వ కట్టడాల సమీపంలో మెట్రోకు బ్రేక్ హైకోర్టులో పిటిషన్...నివేదిక ఇవ్వాలని ఆదేశం

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్,జూన్ 12 :**

నగరంలో మెట్రో రెండోదశ పనుల్లో భాగంగా వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో ఎలాంటి పనులు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వారసత్వ కట్టడాలకు ప్రమాదం ఉందని హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారించిన ధర్మాసనం తాజా ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రాంతంలో మెట్రో పనులపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. వారసత్వ కట్టడాల పరిరక్షణపై ఎలాంటి అధ్యయనం లేకుండా వాటి సమీపంలో హైదరాబాద్ మెట్రో రైల్వే ప్రాజెక్ట్ రెండో దశలో భాగంగా కారిడార్-6 పనులు చేపట్టడాన్ని సవాలు చేస్తూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్..హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. మెట్రో రెండో దశ పనుల కారణంగా వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్‌నుమాతో పాటు- పలు కట్టడాల రక్షణకు ప్రమాదం పొంచి ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ మార్గంలో పురాణి హవేలి, దారుల్‌షిఫా మసీద్, మొగల్పూరా టూంబ్ తదితర
నిర్మాణాలున్నాయన్నారు. పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయడానికి మూడు వారాల గడువు ఇవ్వాలని ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ కోరారు. దీనికి అనుమతిస్తూ తదుపరి విచారణ వరకు చార్మినార్, ఫలక్‌నుమాల సమీపంలో మెట్రోకు సంబంధించిన ఎలాంటి పనులను చేపట్టరాదని ఆదేశాలు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది .వారసత్వ కట్టడాలపై పడే ప్రభావంపై అధ్యయనం చేయకుండా పనులు చేపట్టడం చెల్లదన్నారు. హెరిటేజ్ రక్షణ నిపుణులు, పట్టణ ప్రణాళికా విభాగం నిపుణులు, పర్యావరణ నిపుణులతో పాటు కమ్యూనిటీ-నిపుణులతో కూడిన స్వతంత్ర కమిటీతో అధ్యయనం చేయించాలని కోరారు. తెలంగాణ వారసత్వ కట్టడాల రక్షణ చట్టంతో పాటు- కేంద్ర పురావస్తు శాఖ చట్టం నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకున్నాకే వనులను కొనసాగించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అప్పటివరకు చారిత్రక కట్టడాల సమీపంలో మెట్రో రైల్వే పనులను నిలిపి వేసేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు.

## అభివృద్ధి సంక్షేమం మాకు రెండు కళ్లు తల్లికి వందనం విడుదల సందర్భంగా సిఎం చంద్రబాబు

**కరపత్రం ప్రతినిధి అమరావతి,జూన్ 12**

ఎన్డీయే కూటమికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి పాలనకు నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేశ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' అమలు చేస్తున్నామని చెప్పారు. సంపద సృష్టిస్తాం.. ఆదాయాన్ని పెంచుతామని ముందే చెప్పాం. పెంచిన ఆదాయాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నాం. 'తల్లికి వందనం' పథకం 67 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తున్నాం. దీనికోసం రూ.10,091 కోట్లు- ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ.1,346 కోట్లు- పాఠశాలల అభివృద్ధికి వెళుతుంది. గతంలో 'అమ్మఒడి'కి ఉన్న మార్గదర్శకాలే కొనసాగిస్తున్నాం. అయితే అప్పట్లో ఒకరికి మాత్రమే ఇస్తే.. ఇప్పుడు ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం అని బాబు వివరించారు. గత ప్రభుత్వం 42,61,965 మందికి ఇస్తే.. మేం 67,27,164 మందికి వర్తింపజేశాం. అప్పటితో పోలిస్తే అదనంగా 24,65,199 మందికి ఇస్తున్నాం. అప్పుడు రూ.5,540 కోట్లు- కేటాయిస్తే.. ఇప్పుడు రూ.8,745 కోట్లు- ఖర్చు చేస్తున్నాం. రూ.3,205 కోట్లు- అదనంగా ఇస్తున్నాం. తల్లి లేకపోతే తండ్రి లేదా సంరక్షకుడి ఖాతాలో జమచేస్తాం. అనాథలకు జిల్లా కలెక్టర్ నిర్ధరించిన ప్రకారం వారి ఖాతాల్లో వేస్తాం. తల్లికి వందనం జాబితాలను గ్రామ,వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచుతాం. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిదిద్ది సహాయం అందిస్తాం. దానికోసం జూన్ 26 వరకు ఫిర్యాదులు స్వీకరించి 30న తుది జాబితాను ప్రకటిస్తాం అని చంద్రబాబు తెలిపారు.

## రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా చూడాలి... కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూన్12**

బాన్సువాడ పట్టణ అభివృద్ధికి పట్టణ ప్రజలు రోడ్లపై, డ్రైనేజీలలో చెత్తాచెదారం వేయకుండా చూసినట్లయితే వర్షపు నీరు రోడ్లపై నిల్వకుండా ఉంటుందని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా డ్రైనేజీ చెత్తాచెదారంతో నిండిపోవడం వల్ల ఆయన ఆసహనం వ్యక్తం చేశారు. పట్టణ వ్యాపారస్తులు సైతం పట్టణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత వహించాలన్నారు. రోడ్లపై నీరు నివ్వకుండా చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు,మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, పట్టణ అధ్యక్షుడు మాసాని శేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా, నాయకులు ఏజాస్,రేంజర్ల సాయిలు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.. అయ్యాల సంతోష్



**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూన్ 12**

బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమవంతుగా కృషి చేసి ఐదు సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదివేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యాల సంతోష్ అన్నారు. గురువారం అంతర్జాతీయ బాల కార్మిక నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని రాజారామ్ దుబ్బాలో బాల కార్మికుల నిర్మూలలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల బాల కార్మికులుగా తయారు కావడం వల్ల చిన్నారుల బాల్యాన్ని కోల్పోవడంతో పాటు వారి భవిష్యత్తును అంధకారం చేసిన వారము అవుతామని, చిన్నారుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు చదివేందుకు తమ వంతుగా పాఠశాలలో చిన్నారులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ భవన్ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ



**కరపత్రం ప్రతినిధి నిజామాబాద్ జూన్ 12 :**

నగరంలోని కోటగల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కోటగల్లి (శంకర్ భవన్) పాఠశాల పున ప్రారంభం సందర్భంగా పాఠశాల కు వచ్చే విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు గురువారం ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి మీ చుట్టుపక్కల ఉన్న బడి ఈడు బడి బయటి పిల్లలను పాఠశాలలో నమోదు చేయడానికి సహకరించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా పాఠశాలను మామిడి తోరణాలతో అలంకరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు దయానంద్,ప్రసన్నలక్ష్మి,సవిత,మమత,సౌందర్య,ముకుంద్,సంతోష్,నందినితో
పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇదొక ఘోర విషాద ఘటన సంతాపం ప్రకటించిన విదేశాంగ శాఖ

**కరపత్రం ప్రతినిధి అహ్మదాబాద్,జూన్12**

అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాద దుర్ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటన చేసింది. ఈ ప్రమాదంలో చాలా మంది మరణించినట్లు- వెల్లడించింది. అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘటన మాటలకందని పెను విషాదం. ఇప్పటివరకు ఉన్న అప్‌డేట్ ప్రకారం ఇందులో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మృతుల్లో ఎక్కువ మంది విదేశీయులు ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. ఘటనకు సంబంధించిన అప్‌డేట్స్‌ను సంబంధిత శాఖకు ఎప్పటికప్పుడు పంచుకుంటాయని పేర్కొన్నారు. ప్రాణ నష్టంపై ఇప్పుడు కచ్చితమైన అంచనాకు రాలేమని, పూర్తి వివరాలకు మరికొంత సమయం పడుతుందని ఆయన తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు.

## పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలి...

### - సిడిపిఓ డి.పద్మ..



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**



తమ చిన్నారులను అంగన్వాడీలో చేర్పించాలని సిడిపిఓ పద్మ తల్లిదండ్రులకు సూచించారు. గురువారం పట్టణంలోని 27వ వార్డులో అమ్మ మాట బంగారు బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ పద్మ మాట్లాడారు. చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అంగన్వాడీ కేంద్రాలలో అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీలో పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎదుగుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ పిల్లల సంరక్షణ కోసం అంగన్వాడీ లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాధిక, గోశాల టీచర్ పుష్పలత,కళావతి, శ్యామల, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ...



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

బోధన్ డివిజన్ సాలూర మండలంలోని తగ్గెల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. గురువారం పాఠశాల ఆవరణలో తహసీల్దార్ శశిభూషణ్ చేతుల మీదుగా విద్యార్థిని,విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలును అందజేశారు. అనంతరం పాఠశాల పరిసరాలను, విద్యార్థులకు అందిస్తున్న మద్యాహ్న భోజన పథకాన్ని తహసీల్దార్ పరిశీలించి, పరిశుభ్రంగా రుచికరంగా ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అశోక్, దేవరావు, విఠల్, అంబదాసు, ప్రదానోపాధ్యాయులు, దాసరి ధనరాజ్, అశోక్, కస్తూరి. హన్మాండ్లు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## బోధన్ లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు...



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

బోధన్ పట్టణంలో లబ్దిదారులు నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను పట్టణ కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని 25, 5 వార్డులలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని లబ్దిదారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తలారి నవీన్, జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్, విష్ణువర్ధన్ రెడ్డి అక్షయ పటేల్, హైమద్, నాగరాజ్ తదితరులు ఉన్నారు.

## గాయత్రి యజ్ఞంతో సరస్వతి శిశు మందిర్ పాఠశాల పున ప్రారంభం



**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూన్ 12**

బాన్సువాడ పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో గురువారం పతాంజలి రఘువీర్ గురూజీ ఆధ్వర్యంలో గాయత్రీ యజ్ఞం చేసి పాఠశాల విద్యా సంవత్సరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకుంటూ , విద్యార్థులను సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేలా ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు నాగులగామ వెంకన్న గుప్త, బెజగం సత్యనారాయణ, పాఠశాల నిర్వాహకులు నాగిరెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.